



# విజయభాను

46 Years of Excellence — విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, బుధవారం 27-12-2023 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 88 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## గ్రామీణ ఆణిముత్యాలను
# దేశానికి అందిస్తాం

### అంతర్జాతీయ స్థాయికి మన క్రీడాకారులను పరిచయం చేయడమే లక్ష్యం
### 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు ప్రారంభించిన సిఎం జగన్



నల్లపాడు (విజయభాను న్యూస్) : దేశంలోనే అతి పెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్రా'తో క్రీడోత్సాహం ఉప్పొంగనుంది. 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అనంతరం 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆటల పోటీులు మొదలవుతాయ ప్రతి జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను బ్రాండ్ అంబాసిుడర్‌గా నియమించి ప్రభుత్వం క్రీడాకారుల్లో స్ఫూర్తిని పెంపొందిస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి గ్రామ స్థాయిలోని వలంటీర్ల వరకు ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో భాగస్వాములను

తరువాయి 2లో..





---


'11 ప్రాంతాల్లో బాంబులు పెట్టాం'..
## ఆర్‌బీఐకి బెదిరింపులు



ముంబయి: నూతన సంవత్సరం వేడుకలకు ముందు దేశ వాణిజ్య రాజధాని ముంబయి లో మరోసారి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ సారి ఏకంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ను టార్గెట్ చేస్తూ దుండగులు బెదిరింపులకు పాల్పడటం గమనార్హం. ఆర్‌బీఐ కి చెందిన ఓ మెయిల్ ఐడీకి మంగళవారం ఉదయం ఈ బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ముంబయిలోని ఆర్‌బీఐ ఆఫీసులు సహా హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్.. ఇలా మొత్తం 11 ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు దుండగులు అందులో పేర్కొన్నారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బెదిరింపు మెయిల్ పంపించారు. దీంతో అప్రమత్తమైన ముంబయి పోలీసులు ఆయా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎక్కడా పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. 'ఖిలాఫత్. ఇండియా' అనే పేరున్న మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది.

---

'సముద్రంలో ఎక్కడ దాక్కున్నా..
## వారిని వేటాడతాం'



ముంబయి: భారత్‌కు వస్తోన్న వాణిజ్య నౌకల పై ఇటీవల జరిగిన దాడులను కేంద్రం తీవ్రంగా పరిగణించినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. నౌకలపై వరుస దాడుల నేపథ్యంలో సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఈ దాడులకు పాల్పడిన వారు సముద్రంలో ఎక్కడ దాక్కున్నా.. వేటాడి, పట్టుకుంటామని స్పష్టం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధనౌక 'ఐఎన్ఎస్ ఇంఫాల్ ను ముంబయి

తరువాయి 2లో..

---

శబరిమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. ఐదు వారాల్లో
## 200 కోట్లు దాటిన ఆలయ ఆదాయం

తిరువనంతపురం: కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు. ఒక్క ఆదివారం రోజే సుమారు లక్షా 20 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ట్రావన్‌కోర్ దేవస్థానం మండలి తెలిపింది. మరోవైపు ఐదు వారాల్లో ఆలయానికి రూ.200 కోట్లకు పైగా ఆదాయం వచ్చిందని టీడీబీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. నవంబరు 17 నుంచి డిసెంబరు 25 వరకు సుమారు 31 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకుని ఉంటారని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. ఈ 39 రోజుల్లో భక్తుల విరాళం, ప్రసాదాల అమ్మకాల ద్వారా ఆలయానికి రూ.204.30 కోట్లు ఆదాయం లభించినట్లు ప్రశాంత్ తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ.. టీడీబీ తన పరిమితికి మించి ఏర్పాట్లు చేసినట్లు ప్రశాంత్ తెలిపారు. డిసెంబరు 25 వరకు ఏడు లక్షల మంది భక్తులకు అన్నదాన సత్రంలో ఉచితంగా ఆహారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది శబరిమల దర్శనం మండల మకరవిళక్కు వేడుకలతో నవంబర్ 17 నుంచి ప్రారంభమైంది.

రెండు నెలలపాటు కొనసాగే ఈ మహాదర్శనం డిసెంబరు 27న మండల పూజతో ముగుస్తుంది. అనంతరం రెండు రోజుల పాటు గుడిని మూసి ఉంచుతారు. తిరిగి డిసెంబరు 30న గుడి తలుపులు తెరుచుకుంటాయి. ఈ ఏడాది దర్శనానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో చాలా మంది గంటల కొద్దీ క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వస్తుంది.

---

## టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు

తిరుమల : తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగాల జీతాల పెంపుదలతో పాటు ఇంటి పట్టాలు, పలు చోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసింది . మంగళవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బోర్డు సభ్యులు, ఈవో, జేఈవోలు తదితరులు పాల్గన్నారు. ఈ సమావేశంలో పెద్ద జీయంగార్ల వ్యవస్థకు ఏడాదికి 60 లక్షలు, చిన్న అయ్యంగార్ల వ్యవస్థకు ఏడాదికి రూ.40 లక్షలు పెంపుదల చేయాలని బోర్డు నిర్ణయించింది. లడ్డూ పోటులోని కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.28 వేల నుంచి 38వేలకు వేతనాలు పెంచాలని

తరువాయి 2లో..



---

# అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలి

- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం
- మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర జిల్లా సంబరాలు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కూడా రాణించేలా, వారిని ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టినట్లు మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లి ఖార్జున, జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డిసిసిబి చైర్మన్ కోలా గురువులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. వీటితో పాటు

తరువాయి 3లో..




## కలపాకలో ఆడదాం ఆంధ్రను ప్రారంభించిన సర్పంచ్ బోండా



పరవాడ:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించింది గాను ప్రతిష్టాత్మకంగా రూపందించిన ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు మంగళవారం పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధిలో కలపాక సర్పంచ్ బొండా కనకారావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కొనియాడారు.. ఇందుకు అవసరమైన సాహాయి సాహాకారాన్ని సీఎం జగనన్న ( రాష్ట్ర సర్కార్ ) అందిస్తుందని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సాయి శైలజ, పంచాయతీ కార్యదర్శులు సుభాష్ , నాగమణి, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ పోటీల కు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



పరవాడ :-గత నెల రాజమహేంద్రవరం లో జరిగిన రైఫల్ షూటింగ్ పోటీలలో గెలుపొందినసుందర్రామిరెడ్డి , శ్రీరామసంజయ్, సురేంద్ర, సాయిరవి లు ఈ నెల 26 నుండి 31 వరకుస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో భోపాల్ లో జరుగు రైఫలే షూటింగ్ పోటీలలో పాల్గొన చున్నారు అని పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధు బాబు తెలిపారు.వీరిని అభినందనలు తెలుపుతూ సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సభ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి మాట్లాడుతు జాతీయ పోటీలలో స్థానం సంపాదించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిక అయినా విద్యార్థుల ను మరియు కోచ్ రామ్మోహన్ ను పాఠశాల సీఈఓ కె. నిశంత్ అభినందనలు తెలియపరిచారు..

## రైవాడ ఆయకట్టు దెబ్బతీసే పంప్డ్ స్టోరేజ్ పనులు నిలిపివేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలోని రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరయిన శారద నదిపై పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (పిఎస్పి) ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. రైవాడ జలాశయానికి వచ్చే నీటి ప్రవాహాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వ విధానాలు వున్నాయి. అనంతగిరి మండలం పెదకోట వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం అదానికి అప్పజెప్పడం, మరోవైపు రైవాడకు నీరు వచ్చే శారద నదిపై పిఎస్పి ను ఏర్పాటు చేయడమంటే ఆయకట్టును పూర్తిగా నాశనం చేయడమే. రైవాడ జలాశయంపై ఆధారపడి బతుకులీడుస్తున్న ప్రజానీకం మనుగడ ప్రశ్నార్ధకమౌతుంది. రైవాడ జలాశయానికి ఎదరుయ్యే ముప్పు గురించి సాక్షాత్తు రాష్ట్ర జలవనరులశాఖే సవివరమైన నివేదికను సిద్ధం చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అదానీ కి ప్రాజెక్టు అప్పజెప్పాలని చూస్తోంది. అందులో భాగంగానే దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ బలిపురం వద్ద మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. బలిపురం, మారికకొండ మధ్య శారద నది ఉంది. ఈ నది నీరు రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరు. ఈ నదిపై పిఎస్పి ఏర్పాట్కైతే 15,344 ఎకరాల రైవాడ ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ నీటివనరులను పవర్ ప్రాజెక్టులకు కేటాయిస్తే రైవాడ జలాశయం నిరుపయోగంగా మారుతుంది. ఆయకట్టు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయి. విశాఖ నగర ప్రజలకు తాగునీరు సరఫరా చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదు.

ప్రభుత్వ స్థలంలో ఎక్కడ్కైన చిన్న నిర్మాణ పనులు ప్రారంభిస్తే హడావడిచేసే అడ్డుకొనే ప్రభుత్వ యంత్రాంగం యథేచ్ఛగా స్థానిక సంస్థల అనుమతుల్లేకుండా మైనింగ్ & జియాలజీల ప్రమేయం లేకుండా కలకత్తాకు చెందిన సంస్థతో ఈ సర్వేలు చేస్తున్నా ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యహరిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా కనీసం ఎందుకు స్పందించడంలేదు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పిఎస్పి ఏర్పాటుకు సంబంధించిన మట్టి నమోనా పనులు నిలిపివేయాలి. పిఎస్పి ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రభావిత ప్రాంతాల గిరిజనులు, ఆయకట్టు రైతులు, ప్రజలతో పోరాడి అడ్డుకుంటామని సిపిఎం హెచ్చరిస్తోంది.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

### బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని యలమంచిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు డిమాండ్ చేశారు . మంగళవారం విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించి ఎఈకి వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు , రాష్ట్ర సైనిక్ సెల్ కొ కన్వీనర్ అగ్గాల హనుమంతరావు , కిషాన్ మోర్చా జోనల్ ఇంచార్జి సాయిరాం, నాలుగు మండలాల అధ్యక్షులు, పల్లి రాజబాబు, పూడిమడక గ్రామపార్టీ అధ్యక్షులు మేరుగు కాసుబాబు , పప్పు ఈశ్వరరావు, భీముని జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు .

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతలో ఉన్న ప్రతిభను గుర్తించే విధముగా క్రీడలను ప్రోత్సహిస్తూ రాష్ట్రమంతటా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మంగళవారం స్థానిక ఎగువపేట లో ఉన్నటువంటి స్మృత్ ట్రీట్ సచివాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు , 3వ వార్డు కార్పొరేటర్ గంట అప్పలకొండ పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ బి.పి. నాయుడు ,వెల్ఫేర్ గోపాల్, రోహిత్, ఏఎన్ఎం. భవాని, శానిటేషన్ విభాగం త్రివేణి మరియు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి జోన్ 3వ వార్డు టి డి పి యువనాయకుడు వాసుపల్లి వంశీ జన్మదినం వేడుకలు భీమిలి టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి వంశీతో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ ముందుగా వంశీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ఘనవిజయం సాధించడంతో యువతలో ఎక్కడ లేని చైతన్యం వచ్చిందని అన్నారు. నేటినుండి ప్రతీ ఒక్కరూ ప్రతీ ఓటర్ని కలసి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మేనిపెస్టో కోసం వివరించి చెప్పాలని కోరారు. మహిళల కోసం, యువత ఉపాధి అవకాశాలు కోసం, సంక్షేమ పధకాలు కోసం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రతీ విషయం అందరికీ చేరేవిధంగా యువత ప్రధాన భూమిక పోషించాలని, మీతోనే గెలుపు సాధ్యమని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ 3వ వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, కంచెర్ల కామేష్, పైడపల్లి ఎల్లయ్యమ్మ, నాయకులు పైడపల్లి నర్సిం గరావు, గండిబోయిన పోలిరాజు, , వియ్యపు పోతురాజు, పిళ్ళా తాతారావు, వాడమొదలు రాంబాబు, కొక్కిరి తాతారావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలో వాస్తవం లేదు

### వైసిపి నేత రమణ మూర్తి



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 8వ వార్డు పరిధి మిధులాపురి ఉడా కాలనీలో బడ్డీలు పై పెట్టిన బోర్డులకు తనకు ఎలాంటి సంబంధం లేదని, తనపై వస్తున్న అసత్య వార్తలను స్థానిక వైసీపీ నేత రమణమూర్తి ఖండించారు. మంగళవారం ఉడా కాలనీ గాంధీ బొమ్మ వద్దన్న సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్డీలు విషయంలో తనపై వస్తున్న ఆరోపణలు అసత్యమని, యజమానుల అభీష్టం మేరకే జగనన్న నువ్వే మా నమ్మకం అనే బోర్డులు అమర్చారని తెలిపారు. పార్టీ ప్రచారంలో భాగంగానే బోర్డులు ఏర్పాటు చేసారు తప్ప ఎవ్వరిని ప్రలోభ పెట్టలేదని తెలిపారు. తనపై చేస్తున్న దృష్ప్రచారం మానుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ త్రిమూర్తి రాజు, లోడగల రామ్మోహన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన జనసేన వార్డు అధ్యక్షుల ప్రమాణ స్వీకారం విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు కోనతాతరావు మరియు రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మరియు నియోజకవర్గ ఇంఛార్జీల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంఛార్జీ శివప్రసాద్ రెడ్డి మరియు 14వార్డుల జనసేన అధ్యక్షులు ప్రమాణ స్వీకారానికి హజరయ్యారు.

# గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం

చేసింది. 3.33 లక్షల జట్లు పోటీ పడేందుకు అనువుగా 9,478 క్రీడా మైదానాలను తీర్చిదిద్దింది.

ప్రతి రోజు క్రీడోదయమే..

డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వతేదీ వరకు 47 రోజుల పాటు నిర్విరామంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. తొలి దశలో జనవరి 9వతేదీ నాటికి గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలను పూర్తి చేయనున్నారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6వతేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి.

ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటలకు వరకు పోటీలు నిర్వహించేలా షెడ్యూల్ ఖరారు చేశారు. పాఠశాల విద్యాశాఖ పీఈటీలు, పీడీలతో పాటు శాప్ కోచ్లు, క్రీడా సంఘాలను పోటీలు సమర్థంగా నిర్వహించేలా సమాయత్తం చేశారు. ఇప్పటికే రిఫరీలుగా 1.50 లక్షల మంది వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించారు. క్రీడాకారుల మొబైల్ ఫోన్లకు మ్యాచ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంపించనున్నారు.

1.22 కోట్ల రిజిస్ట్రేషన్లు

ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో దేహ దారుఢ్యం, శారీరక వ్యాయామం విలువను చాటిచెప్పడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలను నిర్వహిస్తోంది. 15 ఏళ్లు పైబడిన పురుషులు, మహిళలను క్రీడల వైపు ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే దాదాపు 1.22 కోట్ల మంది క్రీడాకారులు, వీక్షకుల రిజిస్ట్రేషన్లతో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం చరిత్ర సృష్టిస్తోంది.

ఇందులో 34.19 లక్షల మంది క్రీడాకారులు పోటీపడనున్నారు. వీరిలో పది లక్షల మందికిపైగా మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషం. కాంపిటీటివ్ విభాగంలోని ఐదు ప్రధాన క్రీడాంశాల్లో క్రికెట్లో అత్యధికంగా 13 లక్షల మంది పేర్లు నమోదు చేసుకున్నారు. నాన్ కాంపిటీటివ్ విభాగంలోని మారథాన్, యోగ, టెన్నీ కాయిట్లో 16 లక్షల మంది (కాంపిటీటివ్ విభాగంలో ఉన్నవారితో కలిపి) ఆసక్తి చూపించారు.

5.09 లక్షల కిట్ల పంపిణీ

గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రూ.119.19 కోట్ల బడ్జెట్తో ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహిస్తున్నారు. సుమారు రూ.12.21 కోట్ల మేర నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారు. దాదాపు రూ.42 కోట్లతో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ క్రీడాకారులకు అవసరమైన 5.09 లక్షల స్పోర్ట్స్ కిట్లను ప్రతి సచివాలయానికి సరఫరా చేశారు. ప్రొఫెషనల్ టోర్నీ తరహాలో మండల స్థాయిలో 17.10 లక్షల టీ షర్టులు, టోపీలతో కూడిన కిట్లను ఇస్తున్నారు.


ప్రొఫెషనల్స్ గుర్తింపు..

నియోజకవర్గ స్థాయిలో ఐదు రకాల క్రీడాంశాల్లో ప్రొఫెషనల్స్ను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. క్రికెట్లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, బ్యాడ్మింటన్లో సింధు, శ్రీకాంత్ బృందాలు, వాలీబాల్లో ప్రైమ్ వాలీబాల్, కబడ్డీలో ప్రోకబడ్డీ ఆర్గనైజర్లు, ఖోఖోలో రాష్ట్ర క్రీడా సంఘ ప్రతినిధులు టాలెంట్ హంట్ చేయనున్నాయి. ఆన్లైన్, ఆఫ్లైన్లో ప్రతిభగల క్రీడాకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అనంతరం వారికి వివిధ స్థాయిలో అంతర్జాతీయ శిక్షణ అందించడం, ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మకం ఈవెంట్లో అవకాశం కల్పించే దృక్పథంతో పోటీలను నిర్వహిస్తోంది.

క్రికెట్లో అత్యున్నత ప్రమాణాలు పెంచేందుకు చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని..బ్యాడ్మింటిన్లో పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ వంటి వారి సహకారంతో గ్రామీణ స్థాయిలో కోచింగ్ ఇప్పిస్తామని తెలిపారు. ఈ పోటీల కోసం 9వేల ప్లే గ్రౌండ్స్ను ఏర్పాటు చేశామని తెలిపారు. 47 రోజులు, ఐదు దశల్లో పోటీల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా సంబురాలు ఇకపై ప్రతీ ఏడాది జరుగుతాయని తెలిపారు. రూ.12కోట్లకుపైగా నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న సీఎం జగన్.. క్రికెట్ కిట్స్, వాలీబాల్ కిట్, బ్యాడ్మింటన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్, మంత్రి రోజా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మెరుగ నాగార్జున, విడదల రజనీ, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, ముస్తఫా, ఎం.ఎల్.సి.లు లెళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, జంగా కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు

నిర్ణయించింది. వాహనం బేరర్లు, ఉగ్రాణం కార్మికులు, స్కిల్ లేబర్గా గుర్తించి తగిన వేతనాలు పెంచాలని, కల్యాణకట్టలో పీస్రేట్ బార్బర్ల వేతనాలు కనీసం రూ. 20వేలు ఇవ్వాలని నిర్ణయించింది.జార్కండ్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో టీటీడీకి ఇచ్చిన 100 ఎకరాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని నిర్ణయించింది. రూ. 15 కోట్లతో అలిపిరి వద్ద అభివఅద్ధి పనులు, రూ. 2.07 కోట్లతో తిరుమలలో పోలీస్ క్వార్టర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఫిబ్రవరిలో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా పీఠాధిపతును ఆహ్వానించి సదస్సు నిర్వహించాలని టీటీడీ బోర్డు



## సినీ ఇండస్ట్రీలో విశాఖవాసికి దక్కిన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** విశాఖ నుండి చిత్రసీమ వైపు వెళ్లి తనకంటూ ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు సరిపల్లి సతీష్ ..సరిపల్లి సతీష్ అంటే ఎవరికి తెలియదు గానీ యూట్యూబ్ ఫాదర్గా అందరికీ సుపరిచితుడే యూట్యూబ్లో అనేకమైన బ్లాక్ బ్లాస్టర్ వీడియోస్ లో ఫాదర్ క్యారెక్టర్ చేసి అందరికీ దగ్గరైన నటుడు యూట్యూబ్ ఫాదర్ గా పిలుచుకొని సరిపల్లి సతీష్ విశాఖ వాసి విశాఖలో పర్యావరణ ప్రేమికుడిగా ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు తనదైన శైలిలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం సినిమా పైన మక్కువతో తొలత యూట్యూబ్లో అనేక వీడియోలు చేశారు అనంతరం చిన్నచిన్న వేషాలు వేస్తూ సిల్వర్ స్క్రీన్ లో చోటు సంపాదించుకున్నారు ప్రస్తుతం టాలీవుడ్ ని రికార్డు షేక్ చేస్తున్న డార్లింగ్ ప్రభాస్ హీరోగా నటించిన సలార్ చిత్రంలో ఒక కీలకమైన పాత్రను నటించి ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు సతీష్ సరిపల్లి ఎందరో పెద్ద స్టార్లతో చిన్నచిన్న వేషాలు వేస్తూ ప్రత్యేకతను సంపాదించుకున్నారు అయితే సలార్ వంటి పాన్ ఇండియా చిత్రంలో నటించిన ద్వారా మరింత గుర్తింపు తెచ్చుకున్నారు ఓ సినిమా షూటింగ్ నిమిత్తం విశాఖ విచ్చేసిన సతీష్ విలేకరులతో ముచ్చటించి విశాఖలో తనకున్న అనుబంధం తదుపరి చిత్రాల విశేషాలను పంచుకున్నారు.

## కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### జనసేన విశాఖ రూరల్ జిల్లా పార్టీ కార్యదర్శి బుగిడి



పరవాడ:- నేడు మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మహోత్సవం అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించబడుతుందని జనసేన విశాఖ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు... ఈ కార్యక్రమానికి మండలంలో గల జనసేన కార్యకర్తలు వీర మహిళలు తదితరులు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బుగిడి రామ గోవిందరావు కోరారు.

# చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనిదే సీఎం జగనన్న లక్ష్యం

## అడుదాం ఆంధ్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అదిప్ రాజ్



పరవాడ:-పరవాడ గ్రామంలో ఏపీఐఐసీ గ్రౌండ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాకారులు ను ప్రోత్సహించేందుకు గాను ప్రతిష్టాత్మకంగా రూపొందించిన అడుదాం ఆంధ్రకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులకు క్రీడ సామగ్రిని అందచేసి , క్రీడా కారులను పరిచయం చేసుకుని , క్రీడ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరుకు 47 రోజులు పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను యువతి యువకులు తమ ప్రతిభను కనబరచడానికి ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు.,ఈ ఆటల్లో పాల్గునేందుకు ఒక్క పరవాడ గ్రామంలో 533 మంది రిజిస్ట్రేషన్ లు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు వై. యస్. జగన్మోహన్ రెడ్డి ఆలోచన మేరకు, విద్యార్థులు కేవలం చదువులకి పరిమితం కాకుండా క్రీడలలో కూడా వారి ప్రతిభ కనబరచి మంచి క్రీడాకారులుగా ఎదగాలని "ఆడుదాం-ఆంధ్రా" అనే కార్యక్రమం రూపొందించడం జరిగినది అని పేర్కొన్నారు.., క్రీడాకారులు 15 సంవత్సరముల పైబడి 60 సంవత్సరముల లోపు వయస్సు వరకు పురుషులు మరియు మహిళలు అర్హులు..,క్రీడాకారుల కొరకు ఐదు ప్రసిద్ధ క్రీడలను ఎంపిక చేయడం జరిగింది. (1) క్రికెట్ (2) వాలీబాల్ (3) కబడ్డీ (4) ఖో-ఖో (5) బాడ్మింటన్ డబుల్స్, క్రీడలు గ్రామ, వార్డు సచివాలయ స్థాయి, మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో జరిపి, వారి ప్రతిభను వెలికి తీయడంతో పాటుగా, విజేతలకు సర్టిఫికెట్స్, మేమెంటోలు, నగదు పురస్కారాలతో సత్కరించడం జరుగుతుంది అన్నారు. కావున, ప్రతి ఒక్కరు ఈ క్రీడలలో రాణించి, మీ ప్రతిభను మీరు ఎంచుకున్న క్రీడలలో కనబరచి విజేతలుగా నిలవాలని, మీ అందరితో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, తాసిల్దార్ కనకరావు, పరవాడ మండల గల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, వై.సి.పి ముఖ్య నాయకులు, క్రీడ కారులు, వాలంటీర్ లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాల సౌకర్యార్థమై థీమ్ పార్కులు - సాయికాంత్ వర్మ



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : ప్రజలకు అధునాతమైన సౌకర్యాలతో థీమ్ పార్కులను అభివృద్ధి చేసి అందుబాటులోనికి తీసుకువస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తెలిపారు. మంగళవారం ఆయన జోన్ 2 పరిధిలోని 6, 8 వార్డుల పరిధిలోని పీఎంపాలెం, షిప్ యార్డ్ లేఅవుట్ లోని యోగా థీమ్ పార్క్, బక్కన్న పాలెం లచ్చిరాజు లేఅవుట్ లోని స్పోర్ట్స్ థీమ్ పార్క్, ఎమ్మెస్సార్ లేఅవుట్ లోని ల్యాండ్ స్కేప్ థీమ్ పార్క్, వై.ఎల్.పి లేఅవుట్ ఫామ్ గార్డెన్ పార్కులతో పాటు కొమ్మాది జంక్షన్, "లా" కాలేజ్ బస్టాపు జంక్షన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా థీమ్ పార్కులో పచ్చదనంతో కూడిన అందమైన మొక్కలను ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణ, ప్రధాన గేటు ఏర్పాటు చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరావును, పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజు ను ఆదేశించారు. స్పోర్ట్స్ థీమ్ పార్కులోని వాలీబాల్, షటిల్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ మల్టీప్లై గ్రౌండ్ పరిశీలించి గ్రీనరీ కొరకు ఆకర్షణమైన మొక్కలను 15 రోజుల్లో నాటాలని డిడిహెచ్ ను ఆదేశించారు. వై ఎల్ పి థీమ్ పార్కులో కెనోపి చెట్లతోపాటు 75 శాతం పార్కు పచ్చదనం నిండి ఉండేలా, అలాగే వై ఎల్ పి పార్కు అభివృద్ధి కొరకు నివాసిత సంక్షేమ సంఘాన్నిఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా పార్కులను అభివృద్ధిపరిచి, త్వరతగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

కొమ్మాది జంక్షన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

అలాగే లా కాలేజీ జంక్షన్ వద్ద ఉన్న బస్ స్టాప్ రోడ్డు మధ్యలో ఉన్నందున ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున "వి" కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా విశాలమైన స్థలాన్ని సూచించి అక్కడకు మార్పు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మిని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఏ.ఎం.ఓ.హెచ్ కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వంశీ, సహాయక ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# "ఇన్నోవేషన్ ఇన్ మిషన్ లెర్నింగ్ పెడగాగి" అనే అంశం పైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో మూడు రోజులు "ఇన్నోవేషన్ ఇన్ మిషన్ లెర్నింగ్ పెడగాగి" అనే అంశం పైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామును రేపటినుండి అనగా నుండి 29 వరకు డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ వారు నిర్వహిస్తారని ప్రిన్సిపల్ డాక్టర్ బి. మురళి కృష్ణ , డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ను మంగళవారం విడుదల చేశారు ఈ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆర్. రాజేశ్వరరావు డైరెక్టర్, అకాడమిక్ ఆడిట్, జెఎన్టియు- జీవి, మరియు రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ విజయ సారథి అసోసియేట్ ప్రొఫెసర్ , సిఎస్సి ఐఐటి - గౌహతి, డాక్టర్ ఏ రోహిణి అసోసియేట్ ప్రొఫెసర్ అనిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ , డాక్టర్ బి. తిరుమల రావు ప్రొఫెసర్ , హెచ్ ఓ డి- ఐ టి ,జేఎన్టీయూ - జీవి , డాక్టర్ టి రామకృష్ణుడు అసోసియేట్ ప్రొఫెసర్ సిఎస్సి- ఎన్ఐటి- మరియు డాక్టర్ డి సుజాత హెచ్ ఓ డి కంప్యూటర్సనల్ ఇంటెలిజెన్సీ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ వారు వచ్చి ప్రస్తుత సమాజంలో మిషన్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత మరియు పరిశ్రమలలో మిషన్ లెర్నింగ్ ని ఏ విధంగా ఉపయోగిస్తారో సమకాలిన ఉదాహరణలతో సమకాలిన అనుభవంతో వివరించనున్నారు. ఈ ప్రోగ్రాం కి కన్వీనర్ గా డాక్టర్ జి. సత్యనారాయణ, ప్రొఫెసర్ & హెచ్ ఓ డి - సి ఎస్ సి, కో - కన్వీనర్ పి.శ్రీలక్ష్మి అసోసియేట్ ప్రొఫెసర్ - హెచ్ ఓ డి సి ఎస్ సి -డి ఎస్ ,ఏఐ & ఎంఎల్ , కోఆర్డినేటర్ గా ఎస్ కేశవ రావు అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అధ్యాపకులు నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే గతంలో చేపట్టిన పనులన్నీ నిర్వహిస్తాం



అమరావతి : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే గతంలో చేపట్టిన పనులన్నీ నిర్వహిస్తామని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు అన్నారు. విజయవాడ లో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ కి ప్రత్యేక హోదాతో పాటు పోలవరం పనులను పూర్తి చేస్తామన్నారు. రానున్న శాసనసభ, లోకసభ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ విజయం లో కీలక పాత్ర పోషించాలని రుద్ర రాజు సూచించారు. పెండింగ్ లో ఉన్న నిధులను కేంద్రం నుంచి తక్షణమే విడుదలయ్యే భాద్యత కాంగ్రెస్ తీసుకుంటుందని గిడుగు సూచించారు. ముఖ్యంగా యూత్ కాంగ్రెస్ నేతలందరు బూత్ లెవెల్ లో సమయాత్తంగా పనిచేయాలని సూచించారు. ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ కృష్ణ ఆల్వార్ మాట్లాడుతూ ఏపీ పై కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహారిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో యూత్ మహిళా నేతలు గతంలో మాదిరి పనిచేసి పార్టీని అధికారం లోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రక్షా రామయ్య, ఏపీ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఐ వై సీ సెక్రటరీ మమతా నాగిరెడ్డి తో పాటు పార్టీ నేతలు మస్తాన్ వలి, సుంకర పద్మ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రెసిడెంట్ లక్కవరపు రామారావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొయ్య రామకృష్ణ యాదవ్, శివకుమార్, మణి కంఠ, జి. పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రావాడలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన వైస్ ఎంపీపీ బంధం



పరవాడ:పరవాడ మండలం రావాడ పంచాయతీ సీతమ్మ చెరువులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర్రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి క్రీడా సామాగ్రిని అందించి గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజులు పాటు జరగనున్న ఈ పోటీలలో యువతీ యువకులు తమ ప్రతిభను కనబర్చడానికి ఇదొక గొప్ప అవకాశమన్నారు.గ్రామాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సియం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు,మండలపార్టీ అధ్యక్షుడు కోన రామారావు,కావలి రాజు,కావలి వాసు,పంచాయతీ కార్యదర్శి అనురాధ,అనకాపల్లిజిల్లా సచివాలయ యూనియన్ ప్రెసిడెంట్ వెంకటరమణ,డిఆర్ పేట పిఇటి మాస్టర్,నాయకులు పల్లా గోవింద్,కెవి అప్పలరాజు,తోట పవన్ కుమార్,కడవల రాజు,మేడిశెట్టి అప్పలరాజు,క్రీడాకారులు,వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 22 వ వార్షికోత్సవం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, భీమిలి శాఖ 22వ వార్షికోత్సవం ఎన్.టి.వి వర్మ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురువు డాక్టర్ ఉమర్ ఆలీషా పాల్గొని తమ అనుగ్రహ భాషణంలో 84 లక్షల జీవరాసులను క్షాళనం చేసుకుని వచ్చినదే మానవజన్మ అనీ, ఈ జన్మలో సద్గురు ప్రసాదించిన మార్గంలో ప్రయాణించి, వారు తెలియజేసిన జ్ఞానాన్ని పొంది తరించినప్పుడు మోక్షాన్ని పొందవచ్చనీ అన్నారు. ఈ పీఠం యొక్క తత్వం ఆధ్యాత్మిక సేవ, సామాజిక సేవను తెలియచేస్తుందనీ, ఆధ్యాత్మిక సేవ, సామాజిక సేవ అను రెండు నేత్రాలతో చూసినట్లయితే మానవత్వానికి పరిపూర్ణత ఏర్పడుతుందనీ చెప్పారు. అప్పుడు జీవాత్మ పరమాత్మగా మారుతుందనీ, అలా మారాలి అంటే త్రయీ సాధన చేయాలినీ చెప్పారు. పంచభూతాల అద్భుతమైన శక్తియే సృష్టి యొక్క నిర్మాణమనీ, 84 లక్షల జీవరాసుల అనంతరం తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ఉన్నతమైన జన్మ మానవ జన్మనీ , అందువల్ల తల్లితండ్రులు ప్రథములనీ,తర్వాత ఆచార్యులనీ , ఆ తర్వాత గురువులనీ చెప్పారు.గురువులు జీవన తత్వాన్ని, ఆధ్యాత్మిక తత్వాన్ని తెలియజేయువారనీ తెలిపారు. క్రిస్మస్ పండుగ, దత్త జయంతి పండుగ సందర్భంగా పాదుకా పూజా గురువర్యుల పాదపూజా కార్యక్రమమును అశేషంగా భక్తులు నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యుల సహకారంతో 42 మంది వృద్ధులు ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం, అరకేజీ కందిపప్పు, అరకేజీ నూనె, అరకేజి చింతపండు, పావు కేజీ ఎండు మిర్చి మరియు దుప్పటి పంపిణీ చేశారు. అనంతరం గురువు యొక్క ప్రాముఖ్యతను వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ ఎన్ కృష్ణడి నారాయణరావు, మంజుల డాక్టర్ ఆనంద్ వివిధ జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలి



క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు చెప్పారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి, వారు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పోటీపడేలా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి తపన అని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సచివాలయ పరిధి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు రకాల క్రీడలను నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం విశాఖపట్నం జిల్లాలోనే నిర్వహించు కుంటామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం క్రీడలకు,ల క్రీడాకారులకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైఎస్ఆర్ క్రీడా పురస్కారాల పేరిట ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు రూ.15 కోట్లు ఇచ్చి ప్రోత్సహించిన సంగతిని గుర్తు చేశారు. అలాగే ఒలింపిక్స్ లో పతకం సాధించిన పి.వి.సింధు అకాడమీ స్థాపన కోసం విశాఖ నడిబొడ్డున 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేసిన సంగతిని ఆయన వివరించారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి అమ్మ ఒడి, విద్యా కానుక, వసతి దీవెన, విద్యా దీవెన వంటి కార్యక్రమాల కోసం సుమారు 35వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఇదన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలు మానసిక స్థైర్యాన్ని ఇస్తుందన్నారు. అందుకే క్రీడల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిధులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడలను ప్రారంభించి క్రీడల్లో పాల్గొన్నారు. తొలుత ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసి అంతర్జాతీయ

వేదికలపై పాల్గొనాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుకు రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల 19 వేల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన వారందరికీ ఇదొక వేదిక కానుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ నేటి నుంచి జిల్లావ్యాప్తంగా 607 సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలకు 1 లక్ష 34 వేల 398 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇందులో 78,485 మంది పురుషులు, 55,913 మంది మహిళలున్నట్లు చెప్పారు. క్రీడల కోసం జిల్లాలో 247 ప్రాంగణాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం క్రీడలను ప్రారంభించి క్రీడల్లో పాల్గొన్నారు. ఆడుదాం ఆంధ్ర షెడ్యూలు ఇలా సచివాలయ స్థాయిలో ఈ నెల 26 నుంచి జనవరి 9 వ తేదీ వరకు, మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23 వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 24 నుండి 30 వరకు, జిల్లా స్థాయిలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 5 వరకు,

రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 6 నుండి 10 వరకు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నం జిల్లాలోనే జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో నిర్వహించిన జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు అనూహ్య రీతిలో స్పందన వచ్చిందని, అదేవిధంగా ఈ కార్యక్రమానికి కూడా మంచి స్పందన లభించిందన్నారు. ప్రతి క్రీడాకారుడు ఇందులో భాగస్వాములై విజయవంతం చేయాలని చెప్పారు.అనంతరం క్రీడలను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేసి, క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు.



జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల చేపట్టిన జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల తరువాత మరో మంచి కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర అన్నారు. ఈ పోటీలకు ద్వారా మంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు మన జిల్లా నుండి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో అందరూ భాగస్వాములై తమ ప్రతిభను నిరూపించుకోవాలని, అందుకు ఇది చక్కని వేదికని అన్నారు. కార్యక్రమంలో డి.ఎస్.డి.ఒ జూన్ గ్యాలియేట్, డి.ఎల్.డి.ఒ పూర్ణిమాదేవి, స్థానిక కార్పొరేటర్లు, కోచ్ లు, పి.ఈ.టీలు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## భద్రం...

పారాహుషార్ గంట మరోసారి మోగింది. దేశంలో కోవిడ్ కేసులు మళ్ళీ పెరుగుతున్నాయి. మే 21 తర్వాత ఎన్నడూ లేనంత అత్యధిక స్థాయిలో 614 కొత్త కరోనా ఇన్‌ఫెక్షన్ కేసులు వచ్చాయి. కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1 కేసు తొలిసారిగా కేరళలో బయటపడిన కొద్దిరోజుల్లోనే ఆ రాష్ట్రంలో నలుగురు బలయ్యారు. ఒక్క బుధవారమే దేశవ్యాప్తంగా 341 కొత్త కోవిడ్ ఇన్ఫెక్షన్ కేసులు నమోదు కావడం, అందులో 292 కేసులు కేరళ నుంచి వచ్చినవే కావడంతో తక్షణమే అప్రమత్తత అవసరమైంది. ఈ నేపథ్యంలోనే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి బుధవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. భయాందోళనలకు గురి కానక్కర్లేదు కానీ, జాగ్రత్తలు మాత్రం తప్పవనేది ఇప్పుడు మన ఆరోగ్య మంత్రం. సరిగ్గా మూడేళ్ళ క్రితం మొదలైన కరోనా ఇప్పటికీ ఏదో ఒక రూపంలో మానవాళిని వేధిస్తూనే ఉంది. చిన్నాచితకా అలల్ని పక్కనపెడితే, రెండు ప్రధాన కరోనావేవ్‌లు మన దేశంలో జన జీవితాన్ని ఎంతగా అతలాకుతలం చేశాయో అందరికీ అనుభవైకవేద్యం. అప్పుడు నేర్చిన పాఠాలే ఇప్పుడు మార్గదర్శకాలు. ఈ మూడేళ్ళ కాలంలో అనేక కరోనా వైరస్ వేరియంట్లు వచ్చాయి.

ఆ వరుసలోదే భారత్‌లో తాజాగా కనిపించిన జెఎన్.1 వేరియంట్. బీఏ.2.86 కుటుంబానికి చెందిన ఈ వైరస్ ఉత్పరివర్తనం ఏడాది పైచిలుకుగా రూపుదిద్దుకొంటూ వచ్చిందట. ఇది ఇప్పటికే సుపరిచితమైన ఒమిక్రాన్‌లో బలవత్తరమైన వేరియంట్ అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వివిధ దేశాల్లో ఇప్పటికే ఇది తన విజృంభణ చూపుతోంది. డిసెంబర్ 3 ముందు వారంలో 32 వేల మందికి కరోనా సోకితే, ఆ తరువాతి వారంలో 56 వేల మందికి ఇన్ఫెక్షన్ వచ్చిందని సింగపూర్ ఆరోగ్య శాఖ వెల్లడించింది.

మన దేశంలోని కేరళలో ర్యాండమ్ శాంపిళ్ళకు ఆర్టీ–పీసీఆర్ టెస్టులు చేస్తుండగా ఈ జెఎన్.1 వేరియంట్‌ను గుర్తించారు. మన దగ్గర ఈ వేరియంట్ తొలిసారిగా బయటపడి, కేసులు పెరుగుతుండగానే రాష్ట్రాలన్నిటికీ కేంద్రం తాజాగా మార్గదర్శకావళిని జారీ చేయడం గమనార్హం. పలు రాష్ట్రాలు అప్రమత్తమై ఇప్పటికే సమీక్షా సమావేశాలు జరిపి, మార్గదర్శ కాలను ప్రకటించాయి. కేరళలో పరిస్థితులు, కొత్త జెఎన్.1 వేరియంట్ కేసుల భయంతో కర్ణాటక సర్కార్ 60 ఏళ్ళ పైబడిన వారికి, అనారోగ్య సమస్యలున్నవారికి మాస్కు ధరించడం తప్పని సరి చేసింది. కేరళ సరిహద్దు జిల్లాలలను అప్రమత్తం చేసింది. ప్రజల రాకపోకలు, సమావేశాలపై నియంత్రణలు విధించ లేదన్న మాటే కానీ, కోవిడ్ లక్షణాలున్న వారికి పరీక్షలు చేయించడం పెంచింది.

వివిధ దేశాల్లో ఈ వేరియంట్ కనిపిస్తుండడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ తాజా పరిస్థితులపై దృష్టి సారించింది. దీన్ని ఆసక్తికరమైన వేరియంట్‌గా పేర్కొంది. ఒమిక్రాన్ తరగతికి చెందినప్పటికీ ఈ వేరియంట్ మరీ ప్రాణాంతకమైనదేమీ కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కోవిడ్ టీకా వేసుకోని వారికి సైతం ఈ వేరియంట్ వల్ల ప్రాణహాని ఉండదనీ భరోసా ఇస్తున్నారు. అది కొంత ఊరటనిచ్చే అంశం. అలాగని అశ్రద్ధచూపలేం, అజాగ్రత్త వహించలేం. ఎవరెన్ని చెప్పినా ఆరోగ్యం, ప్రాణరక్షణకు సంబంధించిన విషయం గనక సహజంగానే ఈ వేరియంట్ పట్ల మన దేశంలో ఆరోగ్య నిపుణుల్లో, ప్రజల్లో ఆందోళన నెలకొనడం సహజమే. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు తొందరపడి, కఠిన నియంత్రణలు పెట్టనక్కరలేదు కానీ, మాస్కు ధారణ, చేతుల పరిశుభ్రత, సామాజిక దూరం పాటించడం లాంటి కనీస జాగ్రత్తలు పాటించడమే ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష.

అసలే వ్యాధినిరోధక శక్తి తగ్గే చలికాలం. దానికి తోడు శబరిమల యాత్ర, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి సెలవులతో ప్రయాణాల సీజన్. పైగా వచ్చేది సార్వత్రిక ఎన్నికల సీజన్. ర్యాలీలు, బహి రంగ సభల హంగామా. కరోనా వ్యాప్తికి కలిసొచ్చే ఇన్ని అంశాల మధ్య జాగ్రత్తలను విస్మరించడం ఎలాచూసినా రిస్కే. కట్టుదిట్టమైన ఆరోగ్యవ్యవస్థ, పరీక్షల వల్ల కేరళలో ఎప్పటికప్పుడు భారీగా కరోనా కేసులు బయటపడుతున్నాయి కానీ, అంతటి పరీక్షలు, నిఘా లేని చోట పరిస్థితులు చాప కింద నీరులా ఉండివుండవచ్చు.

దురదృష్టమేమంటే, మన దేశంలోనే కాక అనేక ప్రపంచ దేశాల్లో సైతం ఆ మధ్య కోవిడ్ కేసులు తగ్గాక, అధికారికంగా మహమ్మారి ముగిసినట్టు ప్రకటించారే తప్ప తర్వాతి జాగ్రత్తలు తీసుకోవట్లేదు. జీనోమిక్ ప్రాసెసింగ్ టెస్ట్‌లు సహా వివిధ రూపాల్లో నిఘాను విస్మరించారు. భారత్‌లో లేబరేటరీ నెట్‌వర్క్ 'ఇన్సాకాగ్' (ఇండియన్ సార్స్–కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియమ్) తగిన స్థాయిలో పనిచేయకపోవడమే అందుకు ఉదాహరణ.

గత మూడేళ్ళలో దేశంలో 4.5 కోట్ల మంది కరోనా బారినపడ్డారనీ, 5.33 లక్షల మంది మరణించారనీ సర్కారు వారి తాజా లెక్క. ఈ అధికారిక లెక్కలకు అందని, సామాన్య బాధితుల సంఖ్య ఇంతకు అనేక రెట్లు ఎక్కువే. ఈ పరిస్థితుల్లో టెస్ట్‌లు ఎంత ఎక్కువగా చేస్తే, కరోనా విజృంభణను అంత త్వరగా పసిగట్టి, చర్యలు చేపట్టవచ్చు. అలాగే, కొత్త వేరియంట్లకు ఇప్పుడున్న టీకాలు ఏ మేరకు పనిచేస్తాయో పరీక్షించాలి. వివిధ దేశాలు ఇప్పటికే కొత్తవాటికి తగ్గట్టు టీకాలను మెరుగు చేస్తు న్నాయి. మన దేశానికీ వాటి అవసరం ఉందేమో శాస్త్రీయ సలహా స్వీకరించాలి.

ముంచుకొచ్చే దాకా ఆగకుండా మూడు నెలలకోసారి ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్‌లు చేయడం మంచిది. అలసత్వం దూర మవుతుంది. అలాగే, కరోనాపై నిరంతర నిఘా సరేసరి. ప్రజానీకానికి సమాచారం చేరవేస్తూ, పొంచివున్న ముప్పుపై అవగాహన పెంచడం ముఖ్యం. ప్రజారోగ్యంపై అన్ని రాష్ట్రాలూ, ప్రభుత్వాలు ఏకతాటిపైకి రావాలి. రాజకీయాలకు అతీతంగా, సమన్వయంతో ఏకోన్ముఖ వైఖరిని అవలంబించాలి. ప్రయాణాలు, జనసమ్మర్దం పెరిగే రానున్న వారాలు కీలకం గనక సన్నద్ధతే సగం మందు!

# ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

## పోటీలను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల,కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలను డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్‌తో కలిసి ప్రారంభించారు. ఐదు క్రీడా అంశాల్లో కబడ్డీ, క్రికెట్, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు జరగ నున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో పండగ వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా ఎంతో ప్రతిభ కలిగిన క్రీడా కారులను గుర్తించి వారికి ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు,క్రీడలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. సుమారుగా 100 కోట్లు పైన డబ్బులు వెచ్చించి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కలిగిన క్రీడా కారులను గుర్తించేందుకు సచివాలయం స్థాయిలో పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బాగా ఆడి రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును నిలపాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా క్రీడలు నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 1,40,000 పైగా రిజిస్ట్రేషన్ల జరిగాయన్నారు.ఇంకా ఎవరైనా ఆడాలనుకుంటే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రాజ్కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ శ్రీరాములు నాయుడు, డిప్యూటి మేయర్ శ్రావణి,సెట్ విజ్ సీఈఓ రామ్గోపాల్,డి ఎస్ డి ఓ అచ్యుత్ కుమార్,జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, ఐదు క్రీడా అంశాల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. అంతకు ముందు పులివేషాలు,వాయిద్యాలు మధ్య సంబరంగా స్వాగత ఏర్పాటు చేశారు.అనంతరం బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు.

# వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయం

- సీతమ్మధార వాసవి క్లబ్ క్యాలెండరు ఆవిష్కరణ
- సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి
- కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి




ద్వారకనగర్(విజయభాను న్యూస్) : నగరంలోని సీతమ్మధార వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయమని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ద్వారకానగర్ లోని కళా హాస్పిటల్ ప్రాంగణంలో వాసవి క్లబ్ సీతమ్మధార ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హాస్పిటల్ సిబ్బంది చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట రమణమూర్తి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వాసవి క్లబ్ వారు నిర్విరామంగా అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్వి, వాసవి క్లబ్ ప్రతినిధి సుగుణ కుమార్, కళా గ్రూప్స్ హెచ్ఆర్ పంచాది వెంకటకృష్ణ (నాని), రేణుక ఎల్లమ్మ గుడి సెక్రటరీ పోలరావ్, ఆలయ ప్రధాన అర్చకులు కే కామేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సమదీయం

## పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్టు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు


కవిత రచన:
సి.ప్రతాప్

# పంచాంగం

| | |
|---|---|
| మాసం : మార్గశిర, బ॥పాడ్యమి రా.తె.5.31<br>ఆరుద్ర రా. 11.02 వ.ఉ. 6.51ల 8.30 | బుధవారం<br>27-12-2023 |

a **మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# ఆడుదాం ఆంధ్ర..... ఇది అందరి ఆట



## -ఎమ్మెల్యే కంబాల జోగులు..

రాజాం (విజయభాను న్యూస్) : ఆడుదాం ఆంధ్ర..... ఇది అందరి ఆట అని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మంగళవారం మండలంలో పోగిరి హై- స్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థి విద్యార్థినీలతో కలిసి క్రికెట్, వాలీబాల్,షటిల్, కబడ్డీ, పోటీలను ప్రారంభించి మాట్లాడారు. "ఆడుదాం ఆంధ్ర"అనేది సచివాలయ స్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ యొక్క మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త క్రీడా మహోత్సవం అని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించిన తర్వాత మన సమాజంలో జీవనశైలి సంబంధిత రుగ్మతులు పెరుగుతున్నాయని గ్రహించాము వ్యాధులు నివారించడానికి ఉత్తమ మార్గాల్లో ఒకటి వ్యాయామం,మరియు క్రీడల్లో పాల్గొనడం,ఈ క్రీడల పండుగ ద్వారా అట్టడుగు స్థాయి నుండి జీవనశైలి కొనసాగించి అలవాటును అమర్చుకోవాలని నేను కోరుకుంటున్నాను అని అలాగే మహిళలు మరియు బాలికలు క్రీడపై ఆసక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఆరోగ్యం, ఫిట్నెస్ ప్రోత్సహించడం, క్రీడా ప్రతిభను పెంపొందించడం, ఆంధ్రప్రదేశ్ ను క్రీడాశక్తిగా మార్చడం దీని లక్ష్యమని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండాఆరోగ్యకరమైన జీవితాన్నిగడిపే అలవాటును పెంపొందించడానికి గ్రామీణ నేపథ్యాల నుండి వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ క్రీడలకు కూడా మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం రాజాం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర టాలెంట్ సెర్చ్ ఆపరేషన్ అని వెల్లడించారు. చెన్నై సూపర్ కింగ్స్ ప్రైమ్ వాలీబాల్క, ప్రో కబడ్డీ లీగ్ వంటి అగ్ర ప్రాంచైజిలు, పీవీ సింధు , కిదాంబి శ్రీకాంత్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు ఏపీ స్పోర్ట్స్ అసోసియేషన్ లతోపాటు అట్టడుగు స్థాయి నుండి ప్రతిభవంతులైన క్రీడాకారులను స్కౌట్ చేయడానికి, వారి భవిష్యత్ క్రీడా ప్రయాణానికి వారికి మార్గదర్శకత్వం వహించనున్నారు అని అన్నారు. ఈ సంవత్సరం ప్రారంభం ఏడిషన్ మాత్రమే ఆడదాం ఆంధ్ర ఇక ప్రతి సంవత్సరం డిసెంబర్లో వార్షికంగా జరుగుతుందని నేను అనేక మ్యాచ్లో పాల్గొంటానని అన్నారు. రాజాం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రోగ్రాంలో వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. 12 కోట్ల విలువైన అద్భుతమైన నగదు బహుమతులు, ప్రొఫెషనల్ ప్లేయింగ్ కిట్లను గెలుచుకునే చక్కటి అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు,మండల జె.సి.ఎస్.కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాలుగు మండలాలు పి.డి.లు,సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ ను సొంత సైన్యమే నమ్మడం లేదు

## తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జ్ సివేరి దొన్నుదొర

అరకులోయ (విజయభాను న్యూస్ ) జగన్మోహన్ రెడ్డి నియమించుకున్న సొంత సైన్యమే ఆయనను నమ్మడం లేదని ఇక ఆయనకు భవిష్యత్తు లేదని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర అన్నారు.

డుంబ్రిగుడ మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొన్నుదొర.మాట్లాడుతూ తన కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం తన జపం చేసే విధంగా జగనే స్వయంగా నియమించుకున్న గ్రామ/ వార్డు వాలంటీర్లే అతనిని ఇప్పుడు నమ్మడం లేదన్నారు. ఇప్పటివరకు సిపిఎస్ మీద తమకు జరుగుతున్న అన్యాయం మీద ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమం చేస్తుంటే ఇప్పుడు అంగన్వాడీలు, తాజాగా జగన్ సైన్యమైన వాలంటీర్లు కూడా సమ్మె బాట పట్టారని ఇక జగన్ పని అయిపోయిందనారు ఆయన చేసిన దుర్మార్గాలపై ప్రతి ఒక్కరూ ఇక రోడ్డు బాట పట్టే అవకాశం ఉందని 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా వచ్చే అవకాశం కూడా లేదని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పైనా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పైనా ప్రజల విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని దానికి ఇటీవల జరిగిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు హాజరైన జనమే సాక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుడుం సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నే రావు , భాస్కరావు, మండ్య గురుస్వామి, కండ్రుమ్ మాజీ సర్పంచ్ ఆనంద్, తుటంగి మాజీ సర్పంచ్ సుబ్బారావు, కురుడి సర్పంచ్ భీమన్న, కించుమండ మాజీ సూపర్ ఎంపీటీసీ అర్జున్, అర్మ సర్పంచ్ సుబ్బారావు, అరకు అసెంబ్లీ అధికార ప్రతి నిధి నీరజ, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుమ్మ కోట సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎక్స్ ఎం ఎల్ ఏ శోభ హైమావతి దేవి



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి, ప్రభ న్యూస్, డైలీ,అనంతగిరి మండలంలో గుమ్మకోట ,గరుగుబిల్లి పంచాయితీల సచివాలయం పరిధిలో శోభ హైమావతి దేవి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి , గ్రామస్థాయి లో క్రీడాకారులు ప్రతిభను బయటకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలైన నిరుపేద కుటుంబాలలో ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఇలాంటి మంచి కార్యక్రమం నా సొంత గ్రామాలలో ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. గుమ్మ కోట పంచాయతీ సర్పంచ్ పాగి అప్పారావు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రికెట్ జట్లు 7 , వాలీబాల్ జట్లు 4 బ్యాట్మెంట్ జట్లు 2 పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉంది. గెలుపొందిన జట్లకు సంతోషంగా ప్రైజ్ మనీ కూడా ఇస్తానని తెలియజేశారు.మన సచివాలయం నుండి గ్రామ స్థాయి నుండి మండల ,జిల్లా ,రాష్ట్ర స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నా వంతు సహాయం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కోటి బాబు,ఎంపీటీసీ తవిటి నాయుడు, వార్డ్ మెంబర్స్ ,సచివాలయం సిబ్బంది .కన్వీనర్లు , గృహ సారథలు వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగాకి నివాళులు



రాజాం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ వంగవీటి మోహన రంగా గారి 37 వ వర్ధంతి సందర్భంగా కాపు సంక్షేమ సేన(కె.ఎస్.ఎస్) సభ్యులు ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన రాజాం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కె.వి ప్రవీణ్ మాట్లాడుతూ "ఒక సామాన్య స్థాయి నుంచి అసమాన స్థాయికి ఎదిగిన ప్రజానేత మోహన్ రంగా. ఆయన ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగిస్తామని" తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అన్నం నాయుడు, రాజం మండల అధ్యక్షులు ఎస్.రమేష్, మండల కార్యదర్శి ఎస్. సూర్యనారాయణ,రేగిడి మండల కార్యదర్శి నర్సినాయుడు, జన,శ్రావణ్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 4 నుండి ఐటీడీఏ వర్కర్స్ నిరవధిక సమ్మె -సిఐటియు

అరకులోయ(విజయభాను న్యూస్)ఐటీడీఏ పరిధిలో పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్ఎంటిసి, చింతపల్లి హెచ్ఎంటీసీ లో పనిచేస్తున్న డైలీ కార్మికులు న్యాయమైన డిమాండ్స్ పరిష్కారంచేయాలనీ జనవరి 4 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు యూనియన్ అధ్యక్షులు దాడి రాజు, రాంబాబు, రాఘవ, మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. 17వ తేదీన ఒకరోజు సమ్మె చేసి నిరసన తెలుపమని కానీ నేటి వరకు సంబంధిత అధికారుల నుండి ఎటువంటి సమాచారం రాకపోవడంతో జనవరి 4 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు ఈ మేరకు పాడేరు ప్రాజెక్టు అధికారి వారికి స్థానిక గిరిజన మ్యూజియం క్యూరేటర్ వారికి సమ్మె నోటీసు అందించడం జరిగిందనరు. చట్ట ప్రకారం 15 రోజులు ముందుగానే సమాచారం ఇచ్చి సమ్మెకు వెళ్తున్నామని అన్నారు

తక్షణం న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కలెక్టర్ గెజిటివ్ ప్రకారం ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు 2010, 11 సంవత్సరంలో పద్మపురం గార్డెన్, కొత్తవలస హెచ్ఎంటిసి కార్మికుల వద్ద పిఎఫ్ పేరుతో 12 శాతం జీతాలు కోత విధించి పిఎఫ్ ఖాతాలో జమ చేయకుండా అధికారులు పక్కదారి పట్టించారని తక్షణం కోత విధించిన డబ్బులు తిరిగి కార్మికుల చెల్లించాలని డిమాండ్ చేశారు గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ పర్యటకంగా అభివృద్ధి చేయాలని తెలిపారు తక్షణం అధికారులు చర్చించిన్యాయం చేయక పోతే ఉద్రిక్తం చేస్తామని అన్నారు

# క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం

**- క్రీడా కారుల పరిచయం చేసుకున్న అతిధులు - క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కిట్ల పంపిణీ**

**- ఆడుదాం ఆంధ్రా పోటీలను డిక్లేర్ చేసిన జిల్లా కలెక్టర్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి**



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు... గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణి ముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలో మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీ డా కారులకు క్రీడా యూనిఫారం, కిట్లు పంపిణీ సామగ్రి పంపిణీ చేసామన్నారు. యువత క్రీడలలో రాణిస్తే తమ గ్రామాలకు మంచి పేరొస్తుందని అన్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె. సుభద్ర మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రడీలు యువతకు మంచి అవకాశమని అన్నారు. శారీరక మానసిక ఉల్లాసానికి ఆటలు, పాటలు అవసరమని సి. ఎం. గుర్తించి క్రీడలు నిర్వహిస్తున్నారని చెప్పారు. క్రీడా కారులు విజయాలను, అపజయాలను సమానంగా స్వీకరించాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులున్నారని వారిని ప్రోత్సహిస్తామన్నారు.పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలను నిర్వహిస్తోందన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలనువిజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని చెప్పారు. ఏజెన్సీలో ఎక్కడకి వెళ్లినా వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఆడుతుంటారని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు జరుగుతాయని చెప్పారు. ఈ క్రీడలు 45 రోజులు నిర్వహిస్తారని స్పష్టం చేసారు. క్రీడలలో విజేతలుగా నిలిచిన క్రీడా కారులకు రాష్ట్ర ప్రభుత్వంనగదుబహుమతులనుఅందజేస్తుందన్నార ు.ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్రా స్థాపనకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు దోహద పడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో అందరిని భాగ స్వామ్యం చేయడం శు భపరిణామమని చెప్పారు. జిల్లా కేంద్రంలో 15 నుండి 20 ఎకరాల భూమిని సేకరించి ఒక మంచి క్రీడా మైదానాన్ని నిర్మించాలని సూచిం చారు.అనంతరం క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ, వ్యాలీబాల్, క్రికెట్ క్రీడలను అతిధుల చేతుల మీదగా ప్రారంభించారు. క్రీడాకారులకు క్రీడా కిట్లను పంపిణీ చేసి జిల్లా కలెక్టర్ క్రీడలను డిక్లేర్ చేస్తూ ప్రకటించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, డి.ఎస్ డి ఓ జగన్మోహనరావు, ఎంపిడి ఓ నవీన్, తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, ఎంపిపి ఎస్ .రత్నకుమారి, ఎల్ డి ఎం రవితేజ, పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అంగన్వాడీలకు మొండిచెయ్యి

## దగా పడ్డ అంగన్వాడీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : మాజీ మంత్రి కోండ్రు




రాజం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజాం శ్రీకాకుళం రోడ్డులో గల తహశీల్దార్ కార్యాలయం ముందు, 15వ రోజు చేస్తున్న అంగన్వాడి నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొని వారికి సంఘీభవం వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు,

అంగన్వాడీ సిబ్బంది నిరసనలను అణిచివేసేందుకు వైఎస్సార్సీపీ నాయకులు, పోలీసులు భీకర వ్యూహాలు ప్రయోగించారన్నారు,రాష్ట్రంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బందిని చర్చలకు కూడా పిలవకపోవడం అధికార పార్టీ నియంతృత్వ ధోరణికి అద్దం పడుతుందన్నారు,అంగన్వాడీ సిబ్బంది సుదీర్ఘ సమ్మెను విరమింపజేసేందుకు రాష్ట్ర యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసారు,2014నాటికి ఆంగవాడీల జీతం రూ.4200లు కాగా చంద్రబాబు ఏకంగా 10500 అంటే 6300 రూపాయలను పెంచి వారికి ఆర్థిక చేయూత అందించారన్నారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క చాన్స్ఇవ్వండి తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని నమ్మబలికి తీరా అధికారంలోకి రాగానే మొండిచెయ్యిని చూపారన్నారు,తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మనోవికాస కేంద్రాలుగా పనిచేసిన అంగన్వాడీ కేంద్రాలు సీఎం జగన్ మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో సమస్యల వలయంలో చిక్కు కుని విలవిల్లాడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం జీతాల పెంపుతో పాటు 18301 కేంద్రాలను నిర్మించింది. 55607 అంగనాల ద్వారా 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చింది. వైసీపీ ప్రభుత్వం మాత్రం నాడు-నేడు కింద వేల కోట్లు ఖర్చు పెట్టి అంగన్వాడీ కేంద్రాలను అదునీకరిస్తామని ఒట్టి ఊదరగొట్టి మాటలే చెప్పి సరిపెట్టుకుందన్నారు. 17,984 నూతన అంగన్ వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి, అంగన్వాడీ సిబ్బందినే కాదు అంగన్వాడీ పిల్లలనూ జగన్ రెడ్డి ఇబ్బందులపాలు చేస్తున్నారని సీఎం జగన్మోహన్ రెడ్డి పై కోనూరు ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి దుబారా ఖర్చులకు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని కోండ్రు మండిపడ్డారు, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని విధాలా ఆదుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంసిద్ధంగా ఉన్నారని, ఈ నియంత ప్రభుత్వానికి కాలంచెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయని సీఎం జగన్ మోహన్ రెడ్డి పై కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, సుమల మన్మధరావు,గురవాన నారాయణ రావు, టంకాల కన్నం నాయుడు, సాసపు రమేష్ కుమార్, దూబ ధర్మారావు,మరిపి జగన్ మోహన్ రావు,పి గౌరీస్వరరావు,అంపోలు శ్రీను,చిట్టి,ఉత్తర కుమార్,గున్న రమేష్,పి సత్యం నాయుడు,బి శ్రీను,హరి,బట్న సూర్యనారాయణ, రౌతు వెంకటరమణ,సీహెచ్ రమణ, ఢిల్లీశ్వరరావు తదితర తెదేపా నేతలతో పాటు సీపీఐ రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

# టీడీపీ తోనే గిరిజన ప్రాంత అభివృద్ధి

## రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు, అరకు నియోజకవర్గ టీడీపీ యువనేత సివేరి అబ్రహం



అరకులోయ( విజయభాను న్యూస్ )నియోజకవర్గం లోని ముంచంగిపుట్టు మండలం నక్సల్స్ ప్రభావిత ప్రాంత మారుమూల బుంగపుట్టు పంచాయతీ గ్రరం గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అబ్రహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు అభివృద్ధి గాలికి వదిలేసి కాలయాపన చేస్తూ గడిపేరనారు వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మీ అరచాక పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు.అదేవిధంగా తాను నిరంతరం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని తన నాయకత్వన్ని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని ఈ నియోజకవర్గంలో అత్యంత ప్రజాదరణ పొందిన దివంగత నేత తన తండ్రి సివేరి సోమ అనారు ఆయన తనయుడిగా తనకు అసెంబ్లీ అభ్యర్థి గా ప్రకటిస్తే అత్యంత మెజారిటీ తో గెలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు,రైతుసంఘం అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కూడా బుషణం, ఐటీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కుడా వేంకట్ రావు,సీనియర్ నేత చల్లంగి రవికుమార్, మాజీ సర్పంచ్ లు కామేశ్వరరావు,ముల్యా,అరకు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి రెహమాన్, దివంగత నేత సివేరి సోమ తనయుడు సివేరి సురేష్ కుమార్,వార్డ్ మెంబర్ వెంకట్,స్వామి తదితరులు పాల్గొన్నారు

# దైవారాధనలో రాగి పాత్ర

ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.



**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టీరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ.

మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టీరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి.

బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**


రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్లు తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి. మలబద్ధకం అనేది అన్ని వ్యాధుల్ని కలిగించడానికి మూలకారణం కాబట్టి ఈ అలవాటు తో మలబద్ధకం నివారించుకుంటే హాయిగా జీవించవచ్చు.

**ఘనమైన రాగి చరిత్ర:**

ఇక రాగి చెంబులో నీళ్ళే ఎందుకు తాగాలి వేరేవి ఉన్నాయి కదా అని కొందరికి సందేహం రావచ్చు . రాగి గురించి వరాహ పురాణంలో వివరంగా ఉంది ఈ రాగి ఏడువేల యుగాల క్రితమే విష్ణు మాయ కారణంగా పుట్టింది .

# యోగాతో అనునిత్యం ఆరోగ్యం

తరుచుగా అనారోగ్యాలకు గురయ్యే మహిళలు నిత్యం యోగా చేయడం మూలంగా అరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల యోగాసనాల మూలంగా శరీరం, వమనసు రెండు కూడా ప్రశాంతంగా ఉంటాయని వారంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని, మహిళలు ఇంటి పట్టునే ఉండి ప్రతిరోజు ఈ యోగాను చేయడం మూలంగా అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని వారంటున్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం గురించి ఈ వారం తెలుసుకుందాం.



ప్రాణం + ఆయామం = ప్రాణాయామం. ప్రాణమంటే జీవన శక్తి. ఆయామం అంటే విస్తరింపచేయుట లేక నియంత్రించి ఉంచుట అని అర్థం. పతంజలి మహర్షి ప్రసాదించిన యోగ సూత్ర ప్రకారం శ్వాస, ప్రశ్వాసల్ని నియంత్రించి ఉంచడమే ప్రాణాయామం అని నిర్ధారించడం జరిగింది. లోనికి పీల్చే గాలిని శ్వాస అని, బయటికి వదిలే గాలిని ప్రశ్వాస అని అంటారు. శ్వాస ప్రశ్వాసల్ని నియంత్రించడం, క్రమబద్ధం చేయడం ద్వారా అంతర్గత సూక్ష్మప్రాణాన్ని కూడా అదుపులో ఉంచవచ్చు.

**నియమబద్ధంగా**

నాడీమండలం, రక్త ప్రసార ధమనులు, జీర్ణకోశం, మూత్రకోశం మొదలుగా గల వాటన్నిటి యందు ప్రాణం సంచరిస్తూ ఉంటుంది. ప్రాణాయామం వల్ల వాటన్నింటికి శక్తి, రక్షణ కల్పిస్తాయి. కనుకనే ప్రాణాయామేన యుక్తేన సర్వరోగ క్షయ భవేత్'' అంటే ప్రాణాయామం నియమబద్ధంగా ఆచరిస్తే సర్వరోగాలు హరించిపోతాయి అను సూత్రం ప్రచలితం అయింది. ప్రాణానికి ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానమను 5 రూపాలు ఉన్నాయి. ప్రాణానికి స్థానం హృద యం. అపానానికి స్థానం గుదం. సమానానికి స్థానం నాభి. ఉదనానికి స్థానం కంఠం. వ్యానానికి స్థానం శరీరమంతా. శ్వాసక్రియకు ప్రాణం, విసర్జన క్రియకు అపానం, పాచన క్రియకు సమానం, కంఠశక్తికి ఉదానం, రక్తప్రసార క్రియకు వ్యానం తోడ్పడుతాయి.

**రేచకం-పూరకం**

శ్వాసను బయటకు వదిలే క్రియను రేచకం అని, లోపలకి పీల్చే క్రియను పూరకం అని, లోపల గాలిని ఉంచడాన్ని అంతర్ పూరకం అని, తిరిగి బయ టకి వదిలి ఆపి ఉంచడాన్ని బాహ్యాకుంభకం అని అంటారు. ఈ క్రియలు ప్రాణాయామానికి సాధనాలు. మెడికల్ సైన్స్ ప్రకారం రెండు ముక్కు రంధ్రాల ప్రయోజనం ఒక్కటే. కాని యోగులు ఈ రెండింటికి మధ్య గల భేదం గ్రహించారు. వారి పరిశోధన ప్రకారం కుడి ముక్కు రంధ్రాన్నుంచి నడిచే గాలి కొద్దిగా ఉష్ణం కలిగిస్తుంది. అందువల్ల దీన్ని వారు సూర్య నాడి లేక సూర్య స్వరం అని అన్నారు. అట్లే ఎడమ ముక్కు రంధ్రం ప్రభావం వల్ల చల్లని దనం అందువల్ల దాన్ని చంద్రనాడి లేక చంద్రస్వరం అని అన్నారు. ఈ రెండిటికి మధ్య సమన్వయం సాదించుటకు యోగ శాస్త్రంలో ప్రాధాన్యం ఇవ్వబడింది. హ అను అక్షరం చంద్రుడికి, ట అను అక్షరం సూర్యు డికి గుర్తుగా నిర్ధారించారు. అందువల్ల హఠ యోగం వెలువడింది. హఠ యోగ మంటే చంద్ర సూర్య నాడులకు సంబంధించిన విజ్ఞానం అన్నమాట. హఠం అనగాబలవంతం అనికాదు. ప్రాణాయామ విజ్ఞానమంతా చంద్ర, సూర్య స్వరాలకు సంబంధించినదే.


***ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాలు...***

1. ఊపిరితిత్తులు బాగా పనిచేస్తాయి.
2. శరీరానికి ప్రాణవాయువు బాగా లభిస్తుంది.
3 . రక్త శుద్ధి జరిగి అందలి చెడు అంతా బయటికి వెళ్లిపోతుంది.
4 . గుండెకు సత్తువ లభిస్తుంది.
5 . మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
6 . ప్రేగులు, నరాలు, నాడులు శుభ్ర పడతాయి.
8 . శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
9 . ఆయుష్షు పెరుగుతుంది. ఇది అన్నిటికంటే మించిన విశేషం.

తీసుకోవలసిన జాగ్రత్తలు

- మైదానంలోగాని, తోటలోగాని, తలుపులు తెరచియున్న గదిలోగాని, కంబళీ లేక బట్ట లేక ఏదేనీ ఆసనం మీద కూర్చొని ప్రాణాయామం చేయాలి.
- గాలి విపరీతంగా వీస్తూ ఉంటే ఆ గాలి మధ్య ప్రాణాయామం చేయకూడదు.- మురికిగా ఉన్న చోట, దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయా మం చేయకూడదు.
- సిగరెట్టు, బీడి, చుట్టపొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- పొట్ట నిండుగా ఉన్నపుడు ప్రాణాయామం చేయకూడదు.
- ప్రాణాయామం చేసే ముందు, చేసిన తరువాత కూడా ఇతర యోగాసనాలు వేయవచ్చు. అయితే చివర శవాసనం వేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి.

# ఈ అవగాహన అత్యవసరమే..!



మీరు మిత్రుడితో కలిసి మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నారు. అకస్మాత్తుగా అతడు స్పృహ తప్పాడు... ఏం చెయ్యాలి? ఇంట్లో ఒక్కసారిగా తాతయ్య మాటల్లో తడబాటు కనిపించింది... ఎందుకని? ఆ మార్పు ప్రమాదకరమా? రోడ్డు మీద వెళ్తున్నపుడు అకస్మాత్తుగా ఒకరు ఫిట్స్‌తో పడిపోయారు... మనం ఏదైనా సాయం చెయ్యగలమా? ఎప్పుడూ లేనిది కడుపు పై భాగంలో నొప్పి అసిడిటి కావచ్చని అనుకుంటాము... అది నిజంగా అసిడిటినే అయి ఉంటుందా..? లేక మరేదైనా ప్రమాదకరక స్థితి కాదు కదా? ఇలాంటి వన్నీ ఒక్కోసారి అత్యవసర పరిస్థితులకు దారి తియ్యవచ్చు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం.., సమయానికి స్పందించడం... గురించిన వివరాలు

అత్యవసర పరిస్థితి చెప్పి రాదు; అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు. ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎవరికైనా ఏర్పడనూ వచ్చు. అలాంటి స్థితిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. అది మనతో ఉన్న వారు అకస్మాత్తుగా స్పృహ తప్పటం, ఎవరికైనా షాక్ కొట్టడం, ఎవరైనా పై నుంచి కింద పడిపోవడం, ఎప్పుడూ లేని విధంగా కడుపులో నొప్పి రావడం, ఇంట్లో ఎవరికైనా స్ట్రోక్ రావడం, రోడ్డు మీద ఎవరికైనా ఫిట్స్ రావడం ఇలా అత్యవసర స్థితి ఎప్పుడైనా ఏరూపంలోనైనా ఎదురు కావచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎలా స్పందించాలనే విషయాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.

**స్పృహ తప్పితే...**

అనుకోకుండా మన వెంట ఉన్న వారు స్పృహ తప్పి పడిపోతే ముందుగా మనకు చాలా కంగారు కలుగుతుంది. ఏం చెయ్యాలో తోచదు. అయ్యో...అయ్యో... అనడం మినహా వెంటనే కర్తవ్యం బోధపడదు. అయితే స్పృహ తప్పిన వారిని ప్రమాదం నుంచి బయట పడెయ్యాలంటే అన్నింటికంటే ముందుగా మనం అలా కంగారు పడకుండా ఉండడం అవసరం. ఒకవేళ కంగారు పడినా వెంటనే సర్దుకోవాలి. పడిపోయిన వారిని గట్టిగా కుదిపి లేపి చూడాలి. గట్టిగా వారి పేరు పెట్టి పిలవాలి. ఒకవేళ వారు స్పందించగలిగితే అది ఒకింత మేలైన స్థితిగా భావించవచ్చు. ఎలాంటి స్పందన లేకపోయినట్టయితే సాయం కోసం ఎవరినైనా అభ్యర్థించడం మంచిది. గొంతు కింద చెయ్యి పెట్టి అక్కడ కొట్టుకునే నాడిని పరీక్షించి చూడాలి. ఇక్కడ కొట్టుకునే నాడిని కెరోటెడ్ పల్స్ అంటారు. అక్కడి నాడీ స్పందన కనిపించకపోతే వెంటనే కార్డియోపల్మనరీ రీ సజిటేషన్(సీపీఆర్) అనే ప్రథమ చికిత్స చెయ్యాలి. ఇందులో భాగంగా ఒకచేతి మీద మరో చేతిని ఉంచి బాధితుడి ఛాతి మధ్య భాగంలో బలంగా ఒత్తిడి కలిగించాలి. ఈ ఒత్తిడి ఎంత బలంగా ఉండాలంటే లోపలికి ఛాతిని ఒత్తినపుడు అది దాదాపు రెండు అంగుళాల మేర లోపలికి వెళ్లాలి. అలా 30 సార్లు ఒత్తిడి కలిగించిన తర్వాత బాధితుడి ముక్కు మూసేసి నోటిని నోటితో మూసేసి బలంగా రెండు సార్లు ఊపిరి తిత్తులలలోకి గాలి ఊదాలి. ఇలా వంద సార్ల వరకు ఒత్తిడి కలిగించాలి. గాలి ఊదాలి. ఇది 30:2 నిష్పత్తిలో ఉండాలి. అంటే 30 సార్లు ఒత్తిడి కలిగించి 2 సార్లు గాలి ఊదాలి. ఇలా 5 నిమిషాలు చేసి తిరిగి సీపీఆర్ కొనసాగించాలి. నాడి తిరిగి కొట్టుకోవడం మొదలు పెట్టే వరకు ఈ చికిత్స కొనసాగించాలి.


ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫ్యూజర్ ఉపయోగిం చవచ్చు. ఇది ఆ సమయంలో షాక్ అవసరమా కాదా అనేది కూడా నిర్ణయిస్తుంది. దీనిలో మూడు బటన్స్ ఉంటాయి. మొదటిది ప్యాడ్స్‌ను బాధితులకు అమర్చడానికి, రెండోది హృదయస్పందనను విశ్లేషించడానికి, మూడోది షాక్ అవసరమా కాదా నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. దీనిని ఎవరైనా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది అన్ని పబ్లిక్ ప్లేస్‌లలో అందుబాటులో ఉండాలి. **మూర్ఛ** మూర్ఛతో బాధపడేవారిని చూసినపుడు చాలా భయం కలుగుతుంది. ఎలా స్పందించాలో కూడా అర్థం కాదు. అందరూ ఒకరకమైన ఆందోళనతో చుట్టూ చేరతారు. కొంత మంది కాస్త ధైర్యం చేసి వారి చేతికి ఏ ఇనుప వస్తువునో, తాళం చేతుల గుత్తినో అందించేందుకు ప్రయత్నం చేస్తారు. అయితే దీనితో పెద్దగా ప్రయోజనం లేదనేది నిపుణుల మాట. ఎవరికైనా మూర్ఛ వచ్చినపుడు కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు పాటించడం వల్ల రోగికి కొంత ఉపశమనం కలిగించిన వారిమవుతాము.

-మూర్ఛ వచ్చిన వారి చుట్టూ గుంపు కట్ట కూడదు.

-వారిని ఒడిసి పట్టుకునే ప్రయత్నం కూడా చెయ్యొద్దు, దగ్గరలో ఏవైనా గాయపరిచే వస్తువులు ఉంటే వాటిని దూరంగా తీసేస్తే చాలు

-మూర్ఛ నుంచి బయటపడిన వెంటనే తినడానికి ఏమీ ఇవ్వ కూడదు -ఒక వైపుగా తిప్పి పడుకోబెట్టడం వల్ల మూర్ఛ సమయంలో వారి నోట్లోకి వచ్చిన లాలాజలం వంటి స్రావాలు ఊపిరితిత్తుల్లో చేరకుండా నివారించవచ్చు. అది ఎడమ వైపు తిప్పి పడుకోబెడితే మరీ మంచిది.

# టెన్షన్ జయించాలంటే ..



ఈ రోజుల్లో పసివాడు మొదలుకొనిపండుముసలి వరకు అందరూ ప్రతిదినం అనేకమార్లు వల్లించే మాట ఇది. ప్రతి దానికీ ఏదో తెలియనిఆందోళన. ఫలితంగా యవ్వన దశలోనేవివిధశారీరక,మానసికరుగ్మతలు.ఆధునిక జీవన విధానంలో సంక్లిష్టత వల్ల ఏర్పడుతున్న దు:స్థితి ఇది. ఒకవైపు సాంకేతిక వైజ్ఞానిక ప్రగతి, నవ నాగరికత వల్ల ఏర్పాటౌతున్న సుఖభోగాల...ఎన్నిఉన్నాఉద్విగ్నం, బెంగ, దిగులుకొత్త కొత్త తరహాల్లోఎదురౌతున్నాయివీటికి కారణాలేమిటి? పరిష్కారమేమిటి?.. మానసిక స్థైర్యం కొరవడటమే ఈ పరిస్థికి కారణం. నిజానికి దీనికి పరిష్కారం- పూర్తిగా ఆధారపడదగినది - మన పూర్వీకులే మనకు ఇచ్చారు. బాల్యం నుండే పెంచి పోషించుకుంటున్న పోటీ ప్రవృత్తిని ఒకరిని మించి పోవాలనే తాపత్రయం, అన్నిభోగసాధన లు తమకుఅందుబాటులో ఉండాలనే లాలస... ఈ విధమైన దృక్పథాలవలన అశాంతికి లోనౌతున్నాడు నవీన మానవుడు. ఆధ్యాత్మిక ధార్మిక ఆలోచనారవళినిపెంపొందించు కోవడమే దీనికి పరిష్కారం. ఎటువంటి పరిస్థితి ఎదురైనా వెంటనే ప్రతికూలం (Negative) గా స్పందించకుండా, ప్రశాంతతని కోల్పోకుండా మసలగలిగే అనుకూల (Positive) ధోరణిని అభ్యాసం చేయాలి.

ఎవరు ఆదర్శం?ఈ మానవలోకానికి 'మిశ్ర' లోకం అని పేరు. సుఖదు:ఖ మిశ్రణమే ఇహలోక వైఖరి. ఈ అనుభవాలకి ఎలా స్పందించాలి?

**దు:ఖేష్వనుద్విగ్నమనా: సుఖేషు విగత స్పృహ:।**
**వీతరాగ భయక్రోధ: స్థిత ధీర్మునిరుచ్యతే ॥**

"దు:ఖంలో మనస్సు ఉద్విగ్నం చెందకుండా, సుఖాలలో అంటుకొని పొంగిపోకుండా, మోహం, క్రోధం, భయం వంటి వికారాలకు లోనుకాకుండా ఉండేవాడే స్థితప్రజ్ఞుడు'' అని గీతాచార్యుని మాట జ్ఞాని మన:స్థితి 'సంయమనం' 'సమతుల్యం'గా ఉంటుంది. అలాంటి యోగిని మనం ఆదర్శంగా తీసుకొని పురోగమించిడం సుఖజీవన మార్గం. కానీ మనం అధిక సంపన్నుల్నీ, కీర్తిమంతుల్నీ మనకు 'మోడల్స్' గా ఎంచుకుంటాంగానీ, గొప్ప వ్యక్తిత్వాలను ఆదర్శాలుగా భావించం.పైగా మానసిక దృఢత్వమనేది ఏదో ఆధ్యాత్మిక వాదంగా పరిగణిస్తాం గానీ మానవుని వికాస వ్యక్తిత్వంగా లెక్కించం. ఆందోళన ముందువెనుకల్ని ఆలోచించనీయదు. కార్యశీలతకు భంగకరం కూడా. దూరాన వస్తున్న రామలక్ష్మణుల్ని మొదటి సారిగా చూసిన సుగ్రీవుడు విపరీతమైన టెన్షన్‌కి (ఉద్విగ్నానికి) లోనై, అటూ ఇటూ పచార్లు చేస్తుండగా, హనుమంతుడు గమనించి-" నువ్వు ప్రశాంతతని కోల్పోతే ఏపనీ చేయలేవు. వారిద్దర్నీ చూసి, 'వాలి నీ పైకి పంపిన బలవంతులైన యోధులు' అని నిర్ణయించుకొని భయపడుతున్నావు. కానీ అది రూఢి కాలేదు. ఏమీ తేలకుండానే ఉద్విగ్నపడే మనస్తత్వమున్న వాడు కార్యదక్షుడు కాలేడు'' అని మందలించి, తాను స్వయంగా వెళ్ళి, రామలక్ష్మణుల సమాచారం గ్రహించాడు. వారిని సుగ్రీవునికి మిత్రులుగా చేసి మహోపకారం చేశాడు. కేవలం కథా దృష్టితో చూస్తే -మారీచుడు మాయాజాలంతో రాముని కంఠస్వరాన్ని అనుకరిస్తూ అరచిన ధ్వనికి - వేగిరపడిని సీతమ్మ ఆందోళనే మాటల్లో వర్ణించలేనంత టెన్షన్‌కి గురయింది. ఆ టెన్షనే చికరికి ఆమె అపహరణం వరకు దారితీసింది. భయచకితమైన మానసిక స్థితిలో తీసుకొనే నిర్ణయాలు ప్రమాదాలకి దారితీస్తాయి.

జరగవలసింది జరగకమానదు - అనే ధోరణి ఒక విధంగా మనశ్శాంతినీ, ఊరటనీ ఇస్తుందనేది వాస్తవమే. కానీ ఈ ధోరణి మన ప్రయత్నాన్ని కుంటుపరచదా? అని కొందరి సందేహం. ఏ సిద్ధాంతాన్నైనా ఎలా, ఎంతవరకు స్వీకరించాలి? అనేది మనయుక్తిపై ఆధారపడి ఉంటుంది భారతీయుల కర్మ సిద్ధాంతాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే చక్కని మన:స్థితిని ఏర్పడుతుంది. కర్మకు తగ్గ ఫలితం అనుభవించక తప్పదు. మన ప్రయత్నం మనం చేసినా తొలగించలేని దానినే ప్రారబ్ధం అంటాం. పురుష ప్రయత్నం తో చేసినదే కదా! ఇది వరకటి కర్మలఫలానికే 'అదృష్టం' 'దైవం' 'భాగ్యం' అని పేరు. ప్రపంచంలో అందరూ ఒకేలా ఉండరు. ఎవరి 'అదృష్టం' వారిది. అలాగని ప్రయత్నం మానం. ప్రయత్నానికి 'పౌరుషం' అని పేరు. మన ప్రయత్నం దృఢంగా, ఏకాగ్రంగా, పట్టుదలగా ఉంటే అదృష్టాన్ని కూడా మార్చవచ్చు అని శాస్త్రం. 'అదృష్టం ఇంతే' అని సరిపెట్టుకునే స్థితి మనసుకి శాంతినిస్తుంది. పట్టుదలగా కృషి చేసేవాడూ ఆందోళనని ప్రక్కకి పెడతాడు.రెండింటికీ చెందని బలహీనుడే అశాంతి పాలవుతాడు. మన కృషికి తగినదీ, మన అవసరాలను తీర్చేదీ అయిన సంపాదనతో తృప్తిపడడం నేర్చుకోవాలి. పోటీ, ఆందోళన లేకుండా ధర్మబద్ధంగా ప్రయత్నించడానికి సాధన చేయాలి. కొందరు ఎల్లప్పుడూ తామున్న ఉద్యోగం, స్థితి విషయంలో అసంతృప్తి గానే గడుపుతుంటారు. 'గతిలేక అందులో ఉన్నాం' అనే భావన లో ఉంటారు. ఇది కూడా ఒక విధమైన మానసిక రుగ్మతయే. 'ఎవరెక్కడవుండాలో అక్కడేసరిగ్గాఉంచబడ్డారు' (Everyone is rightly placed) అనే ఆంగ్లనానుడి కర్మ సిద్ధాంతానికి దగ్గరిదే.

# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండండి

## – వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున వైద్యాధికారులను ఆదేశించారు. థర్డ్ వేవ్ లో అమలు చేసిన నిబంధనలు తు.చ. తప్పక పాటించాలని, అప్పుడు వినియో గించిన పరికరాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహించి వినియోగ తీరును పరిశీలించాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో వివిధ అంశాలపై మంగళవారం సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దానిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 20 కేసులు నమోదయ్యాయని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ర్యాపిడ్ టెస్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన మేరకు ఇండెంట్ పెట్టుకోవాలన్నారు.


కేజీహెచ్, ఛాతీ, శ్వాసకోస వ్యాధుల ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పరిస్థితి చేయిదాట కుండా చూసుకోవాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎం హెచ్వో పి. జగదీశ్వరరావు, డీసీహెచ్ఎస్ డా.రమేశ్ కిశోర్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. పి. అశోక్ కుమార్, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శాఖాపరమైన పరీక్షలు ప్రారంభం

## - జిల్లాలో 4719 ఉద్యోగులు హాజరు - పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలోఎపిపిఎస్సి ద్వారా నిర్వహించే కంప్యూటర్ ఆధారిత డిపార్ట్మెంటల్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ అన్నారు. పరీక్షలు సక్రమ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలోనీ డిఆర్వో చాంబర్ నందు పోలీస్, విద్యుత్, వైద్య , పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులు , తదితర అధికారులతో పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు అయినటువంటి డిపార్ట్మెంటల్ పరీక్షలు ఈనెల 27వ తేది నుండి జనవరి 3 తేది వరకు (డిసెంబర్ 31, జనవరి 1 వ తేది మినహా) మరియు (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్లకు శాఖాపరమైన పరీక్షలు జనవరి 4వ తేదిన నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విశాఖ జిల్లాలో మొత్తం 4719 మంది ఉద్యోగులు శాఖాపరమైన పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ మరియు వాల్యూడ్ ఒరిజినల్ ఐ డి ప్రూఫ్ కార్డు తప్పనిసరని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్ , బ్లూటూత్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోనికి అనుమతి లేదని అన్నారు. టాయిలెట్లు, విద్యుత్, త్రాగు నీరు సదుపాయం తదితర మౌళిక సదుపాయాలు పరిశీలన చేసుకోవాలన్నారు. కంప్యూటర్ల పనితీరును ఒక సారి చెక్ చేసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటుచేసి మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఆబ్జెక్టివ్ మాదిరి పరీక్షలు ఉదయం 10 గంటలు నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం పరీక్ష 3 గంటలు నుండి 5 గంటలు వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షా సమయానికి గంట ముందుగా హాజరు కావాలని ఆయన అన్నారు. నిర్దేశిత పరిక్షా సమయానికి అర్ధ గంట ముందగా గేట్స్ మూసివేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ అంతరాయానికి సహకరించండి

## జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ




విశాఖపట్నం డిసెంబర్ 26:- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొంటున్నందున పారిశుధ్య నిర్వహణలో కలుగు అసౌకర్యానికి ప్రజలు జివిఎంసికి సహకరించాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. డిసెంబర్ 26, 2023 మంగళవారం నుండి పారిశుధ్య కార్మికులు సమ్మె చేయుచున్నందున మీ ఇంటి వద్దకు వచ్చే క్లాప్ వాహనాలకు వేరుచేసిన వ్యర్థాలను అందించాలని లేదా సమీపంలో ఉన్న డస్ట్ బిన్లలో వేయాలని కమిషనర్ నగర ప్రజలకు సూచించారు. కావున పారిశుధ్య కార్మికుల సమ్మె కాలంలో ప్రజలు జివిఎంసికి సహకరించి తమ వ్యర్థాలను బయట పారవేయకుండా జివిఎంసి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లలో మాత్రమే వేయాలని కమీషనరు విజ్ఞప్తి చేశారు.


# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ.. ఎవరీ డా.సవీరా పర్కాశ్ ?



ఇస్లామాబాద్: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ పోటీ చేస్తుండటం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వా లోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పీకే–25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టికెట్పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 ఏళ్లుగా ఓం పర్కాశ్.. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె.. బునేర్లో పీపీపీ మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న పాక్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా ఇందులో దాదాపు 3000 మంది మహిళలున్నారు. అయితే, హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.

# మరో అద్భుతం సాధించిన ప్రధాని మోదీ!



సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి మాధ్యమాల ద్వారా దేశప్రజలతో, అభిమానులతో నిరంతరం టచ్లో ఉండే అతికొద్ది మంది నేతల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఒకరు. అధికారిక, వ్యక్తిగత అకౌంట్లలో ఆయన పెట్టే పోస్టులు, వీడియోలను నిత్యం లక్షల్లో వీక్షిస్తుంటారు. ప్రధానికి పెద్ద సంఖ్యలో సబ్స్క్రైబర్లు, ఫాలోవర్లు ఉన్నారు. ఈ క్రమంలో ప్రధాని నేడు మరో అరుదైన ఘనత సాధించారు. వ్యక్తిగత యూట్యూబ్ ఛానల్కు 2 కోట్ల పైచిలుకు మంది సబ్స్క్రైబర్లు కలిగిన తొలి దేశాధినేతగా రికార్డు సృష్టించారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు జెయిర్ బోల్సొనారోకు కేవలం 64 లక్షల సబ్స్క్రైబర్లు ఉండటంతో మోదీ సాధించిన ఫీట్ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అత్యధిక యూట్యూబ్ సబ్స్క్రైబర్లు కలిగిన రాజకీయనేతల్లో మోదీ, బోల్సోనారో తరువాతి స్థానాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ ఆక్రమించారు. ఆయనకు 1.1 మిలియన్ మంది సబ్స్క్రైబర్లు ఉన్నారు. వ్యూస్ పరంగా, వీడియోల సంఖ్యాపరంగా కూడా ప్రధాని మోదీ యూట్యూబ్ ఛానల్ పలు ప్రత్యేకతలు సంతరించుకుంది. డిసెంబర్లో ప్రధాని వీడియోలకు 22.4 కోట్ల వ్యూస్ వచ్చాయి. అధ్యక్షుడు జెలెన్స్కీ వీడియోలకు వచ్చిన వ్యూస్ కంటే ఇవి 43 రెట్లు అధికం. ఈ నెల వ్యూస్ పరంగా జెలెన్స్కీ రెండో స్థానంలో ఉన్నారు.

మొత్తం 4.5 బిలియన్ వ్యూస్ ఉన్న మోదీ ఛానల్, ఇతర రాజకీయనాయకుల ఛానల్స్ కంటే ముందే ఉంది. కాగా, గత కొన్ని సంవత్సరాలుగా మోదీ రేటింగ్స్ ఇతర దేశాధినేతలతో పోలిస్తే అధికంగా ఉంటున్నాయి. గ్లోబల్ సంస్థల సర్వేల ప్రకారం, మోదీ ప్రపంచంలోనే అత్యంత పాప్యులర్ నేతగా ఉన్నారు. ప్రజామోదంలో ఆయన రేటింగ్స్ సగటున 75 శాతానికి పైనే ఉంటున్నాయని ఆయా సంస్థలు చెబుతున్నాయి. స్వదేశంలో కూడా వ్యూస్, సబ్స్క్రైబర్ల పరంగా మోదీకి దరిదాపుల్లోకి వచ్చే నేతలు ఎవరూ లేరు.

# రైతుల పాలిట కల్పవల్లి విశాఖ డెయిరీ

- ఆడారి తులసిరావు సేవలు అజరామరం
- దేశంలోనే డెయిరీ రంగానికి ఆదర్శం విశాఖ డెయిరీ
- కేంద్ర మంత్రి పరుషోత్తం రూపాలా
- తులసిరావు విగ్రావిష్కరణ,క్యాన్సర్ బ్లాక్ శంకుస్థాపన
- దివంగత ఆడారి తులసిరావుకు 'పద్మశ్రీ' ఇవ్వాలి
- ఏపీ డిప్యూటీ సీఎం బూడిముత్యాల నాయుడు






విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖ డెయిరీ రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశంలోని అన్ని డెయిరీలకు ఆదర్శమని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు డెయిరీల శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా అన్నారు. విశాఖ డెయిరీలో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు ఆడారి తులసిరావు భారీ విగ్రహాన్ని మంగళవారం కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. డెయిరీలోని వివిధ యూనిట్లు ఆయన పరిశీలించారు. అనంతరం విశాఖ డెయిరీ ట్రస్ట్ అద్వర్యం లో నిర్మించనున్న క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్రలో డెయిరీ అభివృద్ధి ద్వారా రైతులకు అండగా తులసిరావు నిలిచారని కొనియాడారు. దేశంలో పెద్ద పెద్ద డెయిరీలతో పోటీగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విశాఖ డెయిరీ ఉత్పత్తులు తయారుచేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో డెయిరీలు చూశానని, అయితే రైతుల ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ ఆస్పత్రి నిర్వహిస్తున్నది విశాఖ డెయిరీ మాత్రమే అన్నారు. విశాఖ డెయిరీకి కేంద్రం నుంచి ఎలాంటి సహకారం అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రదాని మోదీ నాయకత్వంలో కేంద్రం దేశంలో పశుసంరక్షణకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోవిడ్ కాలంలో ప్రజలకు ఉచితంగా టీకాలు వేయించిన కేంద్రం పశువులకు కూడా ఉచితంగా టీకాలు వేసిందని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ దివంగత ఆడారి తులసిరావుకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించాలని ఆయన కోరారు. ఈ ప్రాంత రైతులకు దేవుడులాంటి వారని, జీవితమంతా రైతులకే అంకితం చేసిన గొప్ప వ్యక్తని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ తులసిరావు గురించి తక్కువ కాలంలో ఎక్కువ తెలుసుకున్నానని, దేశంలోనే అలాంటి వ్యక్తులు అరుదని పేర్కొన్నారు. దేశంలోనే విశాఖ డెయిరీ వినూత్నమైనదని, ఏ డెయిరీ చెయ్యని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అభినందించారు. ఎమ్మెల్యే కారణం ధర్మశ్రీ మాట్లాడుతూ తులసిరావు కు మరణాంతర పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ అధ్యక్షత వహించిన ఈ సభకు డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్వీ రమణ సంధానకర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, ఎంపీ బీవీ సత్యవతి, మేయర్ జి.హరి వెంకటకుమారి, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గొల్ల బాబురావు, డెయిరీ డైరెక్టర్లు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com